## ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, మహమ్మద్‌నగర్, పాల్వంచ, ఎల్లారెడ్డి, భిక్కనూరు మండలాలకు రిపోర్టర్‌లు కావలెను.

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

9963891967



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి


ప్రతి అక్షరం ప్రజల కోసం

## నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం, ఏప్రిల్ 5, 2026 పేజీలు: 6







**నిజామాబాద్, ఏప్రిల్ 4 (ప్రజాజ్యోతి):**

జిల్లాలో రోడ్డు ప్రమాదాల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. పోలీసు రికార్డుల ప్రకారం సరాసరి రోజుకు రెండు ప్రమాదాలు, ఇద్దరు గాయాలపాలవుతున్నారు. అనధికారికంగా ప్రమాదాల సంఖ్య, గాయపడినవారి సంఖ్య నాలుగురెట్లు ఉంటుంది. కారు, బైక్, ఆటో ఇలా వాహనం ఏదైనా.. అతి వేగం అమాయకుల ప్రాణాలను బలి తీసుకుంటున్నది. నిత్యం ఎక్కడో ఒక చోట జరుగుతున్న రోడ్డు ప్రమాదాలతో రోడ్లు రక్తసిక్తమవుతున్నాయి. రోడ్డు ప్రమాదాల్లో అధికశాతం మితిమీరిన వేగంతో వాహనాలు నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్లనే జరుగుతున్నట్లు పలు సర్వేల్లో వెల్లడైంది. పోలీసు ఉన్నతాధికారులు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

రహదారులపై మద్యం షాపులు

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు రవాణా శాఖ, పోలీసు శాఖ, ఎక్సైజ్ శాఖ సమన్వయంతో పనిచేయాల్సి ఉండగా సమన్వయం కొరవడినట్లు విమర్శలు వస్తున్నాయి. ప్రమాదాల నివారణకు రహదారులపై మద్యం షాపులు, బెల్ట్‌షాపులు నియంత్రించాల్సిన అధికారులు

### రైతు భరోసా రెండో విడత నిధుల జమ

## షెడ్యూల్ ఖరారు

నిజామాబాద్, ఏప్రిల్ 4 ప్రజాజ్యోతి

తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది రైతు భరోసా రెండో విడత నిధుల జమ పైన స్పష్టత ఇచ్చింది మూడు విడతల్లో రైతు భరోసా నిధులను జమ చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం అందులో భాగంగా తొలి విడత నిధులను విడుదల చేసింది.కాగా రెండో విడత నిధులు ఏ కేటగిరీలో రైతుల ఖాతాల్లో జమ చేయనుందో స్పష్టం చేసింది దీంతో రైతు భరోసా నిధుల కోసం వేచి చూస్తున్న రైతులకు రిలీఫ్ దక్కనుంది.రైతులకు తెలంగాణ ప్రభుత్వం



### ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎక్కడ..?

## దళారుల దయలో రైతులు



**నిజామాబాద్ రూరల్: ఏప్రిల్, 4 (ప్రజా జ్యోతి)**

సిరికొండ మండలంలోని పలు గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇంకా ప్రారంభం కాకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈ ఏడాది రబీ పంటను ముందుగానే విత్తిన రైతులు, కోతలను కూడా నెల రోజుల ముందుగానే ప్రారంభించారు. మండలంలో సుమారు 25 నుండి 26 వేల ఎకరాల్లో వరి సాగు జరిగినట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు. ఇప్పటికే దాదాపు 30 శాతం వరి కోతలు పూర్తయ్యాయని రైతులు చెబుతున్నారు. కోతలు ముగిసిన ధాన్యాన్ని ఆరబోసి కొనుగోలు కేంద్రాల కోసం రైతులు ఎదురు చూస్తున్నారు.

## వేగం తీస్తోంది ప్రాణం

ఆ దిశగా ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు. జాతీయ, రాష్ట్ర రహదారులకు 500 మీటర్ల దూరం వరకు మద్యం షాపులు ఉండరాదని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అందుకనుగుణంగా చర్యలు తీసుకుంటున్న దాఖలాలు కనపడటం లేదు. ఇంకోవైపు ఓవర్‌లోడ్‌తో వెళుతున్న ఇసుక, గ్రానైట్ లారీలు, ఆటోలపై చూసీచూడనట్లుగా రవాణాశాఖ వ్యవహరిస్తున్నది. నిత్యం వందలాది ఇసుక లారీలు, గ్రానైట్ లారీలు అధికలోడ్‌తో రవాణా సాగిస్తున్నప్పటికీ ఆర్టీఏ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

రహదారులపై హోటళ్లలో మద్యం సిట్టింగ్‌లు

మరో ఇతర రహదారులను ఆనుకుని విచ్చల విడిగా దాబాలు, హోటళ్ళలో మద్యం సిట్టింగ్‌లు నడుస్తున్నాయి. జిల్లాలోని అన్ని గ్రామాల్లో రేషన్‌షాపులకు రెట్టింపుగా బెల్ట్‌షాపులు, దాబాలు నడుస్తున్నాయి. ఈ బెల్ట్‌షాపులు, దాబాల్లో 24 గంటలపాటు మద్యం అందుబాటులో ఉండడంతో వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడుపుతూ మత్తులో వాహనంపై అదుపును కోల్పోయి ప్రమాదాలకు గురవుతున్నారు.

## రైతు భరోసా రెండో విడత నిధుల జమ

# షెడ్యూల్ ఖరారు

మరీ కీలక అప్డేట్ ఇచ్చింది రైతు భరోసా పథకంలో భాగంగా రెండో విడత నిధులను విడుదల చేసేందుకు ప్రభుత్వం షెడ్యూల్ ఖరారు చేసింది. ఏప్రిల్ రెండో వారంలోనే రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేసేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి.

సీఎం రేవంత్ తాజాగా రైతుల భరోసా నిధుల పైన సమీక్ష చేసారు రైతులకు ఇచ్చిన హామీ విధంగా నిధులు జమ చేయాలని నిర్దేశించారు అందులో భాగంగా ఆర్థిక శాఖ రూ.2,650 కోట్లను సమీకరించే పనిలో పడింది. ప్రభుత్వ ఖర్చులు ఇతర చెల్లింపులతో పాటుగా రైతులకు భరోసా కింద అవసరమైన నిధులు అందించేందుకు అధికారులు కార్యాచరణ సిద్ధం చేసారు రెండో విడతలో ఎకరానికి మించి భూమి ఉన్న రైతులకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు ముఖ్యంగా సుమారు 5 ఎకరాల వరకు భూమి కలిగిన రైతులు ఈ దఫాలో ప్రయోజనం పొందనున్నారు మంత్రి జూపల్లి కృష్ణారావు వివరించారు.

రెండో విడతలో నిధులు దక్కేది వీరికే

కాగా ప్రభుత్వం ఇప్పటికే మొదటి విడతలో ఇప్పటికే 70 లక్షల మంది రైతులకు రూ.3,590 కోట్లను మార్చి 22న జమ చేశారు. దీంతో వ్యవసాయ పనులకు కొంత ఆర్థిక ఊరట లభించింది. మిగతా రైతులకు మూడో విడతలో నిధులు అందించేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. ఈనెల చివరినాటికి మొత్తం చెల్లింపులు పూర్తి చేయాలని నిర్ణయించింది అయితే ప్రతి



సీజన్‌కు ఎకరాకు రూ.6 వేల చొప్పున సాయం అందిస్తున్న ప్రభుత్వం, మొత్తం పథకం అమలుకు దాదాపు రూ.9 వేల కోట్లు అవసరమని అంచనా వేసింది నిధుల పరిమితి కారణంగా ఈసారి మూడు దశల్లో డబ్బులు విడుదల చేస్తోంది ఇప్పుడు రెండో విడత నిధుల పైన స్పష్టత రావటంతో పెద్ద సంఖ్య లో రైతులకు ప్రయోజనం దక్కనుంది.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి

**- పీడితుల ఆశాదీపం బాబు జగజీవన్ రామ్**

**-నేడు బాబు జగ్జీవన్ రావ్ జయంతి**

**- జంగం లింగం బి.ఆర్.ఎస్.మండల్ సీనియర్ నాయకుడు**

రామారెడ్డి ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి)

బాబు జగజీవన్ రామ్ ఒక రాజకీయ, సామాజిక విప్లవ వీరుడు. ఆయన ఒకవైపు దేశ స్వాతంత్ర్యం కోసం, మరోవైపు సామాజిక సమానత్వం, అణగారిన వర్గాల హక్కుల కోసం అవిశ్రాంతంగా పోరాడారు. జగ్జీవన్ ఏప్రిల్ 5, 1908న బీహార్‌లోని షహాబాద్ జిల్లా చాంద్వా గ్రామంలో సోభీరామ్ మరియు బసంతీ దేవి దంపతులకు జన్మించారు. అతను తాను చదివిన పాఠశాలలోనే తొలిసారిగా అంటరానితనాన్ని అనుభవించాడు. ఆ పాఠశాలలో విద్యార్థులకు త్రాగునీరు అందించడానికి హిందూ నీరు-ముస్లిం నీరు అని పేరు పెట్టిన రెండు కుండలను ఉంచారు.

అయితే, జగజీవన్ రాముడు 'హిందూ పానీ' కుండలోని నీటిని తాగితే, హిందూ విద్యార్థులు ఆ కుండలలోని నీటిని తాగరు. ఈ సంఘటనతో కోపించిన బాబు, రాయి విసిరి ఆ కుండను పగలగొట్టాడు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు 'హరిజన్ పానీ' అని పేరు పెట్టిన మరో కుండను ఏర్పాటు చేశారు. జగజీవన్ రామ్ ఆ కుండను కూడా పగలగొట్టాడు. చివరికి, మరో మార్గం లేక, పాఠశాల అధికారులు ఒకే నిధిని ఏర్పాటు చేశారు. ఈ సంఘటనలో జగజీవన్ రామ్ గెలిచినప్పటికీ, అతని హృదయం దుఃఖం, కోపంతో నిండిపోయింది. ఆ అనుభవాలు దళిత ప్రజల చైతన్యం దిశగా ముందుకు సాగడానికి అతనికి స్ఫూర్తినిచ్చాయి. జగజీవన్ రామ్ తన జీవితాంతం ఎన్నో అవమానాలను, అడ్డంకులను ఎదుర్కొన్నప్పటికీ సమాజాన్ని ప్రభావితం చేయగలిగాడు. కేవలం 27 ఏళ్ల చిన్న వయసులోనే శాసన మండలి సభ్యుడిగా ఎన్నికైన ఘనత ఆయనకే దక్కింది. అపారమైన అనుభవం కలిగిన ఆయన 52 ఏళ్ల పాటు పార్లమెంటును పాలించారు. వ్యవసాయ, రక్షణ, ఆరోగ్య, రైల్వే శాఖల మంత్రిగా, ఉప ప్రధాన మంత్రిగా ఆయన చేసిన సేవలు అమూల్యమైనవి. విద్యార్థి దశలో గాంధీజీ అహింసా మార్గానికి ఆకర్షితుడై, అతను 1930లో సత్యాగ్రహ ఉద్యమంలో పాల్గొని, లాఠీ దెబ్బలకు భయపడకుండా బ్రిటిష్ పోలీసులకు వ్యతిరేకంగా నిలబడి, ఆనాటి స్వాతంత్ర్య సమరయోధుడిగా నిలిచాడు. వివక్షను ఎదుర్కొంటూ ఉప ప్రధాని స్థాయికి చేరుకోవడం జగజీవన్ రామ్ యొక్క అచంచలమైన అంకితభావం, పట్టుదల మరియు క్రమశిక్షణ వల్లే సాధ్యమైందని చెప్పడంలో అతిశయోక్తి లేదు. తన జీవితాన్ని ప్రజా సేవకు అంకితం చేసిన ఆయన 1986 జూలై 6న కన్నుమూశారు. అంబేద్కర్ రాజ్యాంగంలో దళితుల హక్కులను చేర్చగా, వాటిని చట్టబద్ధం చేసేందుకు జగజీవన్ రామ్ కృషి చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్ష కోసం పార్లమెంటులో ఆయన వారసురాలు మీరా కుమార్ పోషించిన పాత్ర కూడా చాలా గొప్పది. జగజీవన్ రామ్ అవమానాలను, అడ్డంకులను విజయాలుగా మలిచిన నిజమైన జాతీయ నాయకుడు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎక్కడ..?

ఇదిలా ఉండగా, వాతావరణ శాఖ నుంచి అకాల వర్షాల హెచ్చరికలు రావడంతో రైతుల్లో ఆందోళన మరింత పెరిగింది. ఆరుగాలం శ్రమించి పండించిన పంట వర్షాలు, రాళ్లవానకు గురైతే భారీ నష్టం తప్పదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో కొందరు రైతులు తక్షణ అవసరాల నిమిత్తం దళారులకు తక్కువ ధరలకు ధాన్యం అమ్ముకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో మూడు నుంచి నాలుగు లారీ లోడ్ల వరకు ధాన్యం దళారుల చేతుల్లోకి వెళ్లినట్లు సమాచారం.

ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, రైతుల వద్దకు వెళ్లి ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. లేదంటే రైతులు మరింత నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఎస్పీ ఆదేశాల మేరకు ఆన్ సైట్ ఎఫ్ ఐ ఆర్ పై ప్రజలకు అవగాహన కల్పించిన ఎస్సై జె నరేష్



వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలకు ఆన్ సైట్ ఎఫ్ఐఆర్ విధానం పై ఎస్సై జె నరేష్ విస్తృత అవగాహన కల్పించారు గ్రామాల వారీగా ప్రజలను కలుసుకుంటూ ఈ కొత్త పోలీస్ సేవలు ప్రయోజనాలను వివరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హత్య అత్యాచారం దోపిడీ చోరీ కిడ్నాప్ మహిళలు మరియు చిన్నారులపై నేరాలు రోడ్డు ప్రమాదాలు వంటి సీరియస్ కేసుల్లో బాధితులు పోలీస్ స్టేషన్ కు రావలసిన అవసరం లేదని తెలిపారు సంఘటన జరిగిన ప్రదేశాల్లోని లేదా బాధితులు ఉన్నచోటే పోలీసు అధికారులు ఎఫ్ఐఆర్ నమోదు చేస్తారని వివరించారు ఈ విధానం ద్వారా బాధితులకు తక్షణమే సహాయం అందడంతో పాటు ఆధారం త్వరగా సేకరించి నిందితులను వేగంగా పట్టుకునే అవకాశం ఉంటుందని వారు ప్రజలకు వివరించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు మహిళలు వృద్ధులు ఈ సేవను ఉపయోగించుకోవాలని సూచించారు ఏదైనా సంఘటన జరిగినప్పుడు భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని ఆన్ సైట్ ఎఫ్ఐఆర్ ద్వారా పోలీసులు ప్రజల వద్దకే వచ్చి సేవలందిస్తారని ఎస్సై జె నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు వినోద్ కుమార్ ఖజా యువకులు రైతులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**దళారులకు అమ్మి మోసపోవద్దు: సర్పంచ్ సంధ్య బాలరాజ్**

రాజంపేట ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి)

రైతులు తమ ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని శివాయిపల్లి గ్రామ సర్పంచ్ బక్కి సంధ్య బాలరాజ్ సూచించారు. శనివారం శివాయిపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనల ప్రకారం క్రమపద్ధతిలో ధాన్యం కొనుగోళ్లు నిర్వహిస్తామని తెలిపారు. రైతులు ఎటువంటి అనుమానాలు లేకుండా ధాన్యాన్ని కేంద్రానికి తీసుకువచ్చి విక్రయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజారెడ్డి, ఉప సర్పంచ్ సాయిరెడ్డి, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మి, దుర్గాదాస్, లత, మహిళా సమాఖ్య సభ్యులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.



# మతు సంగంలో హోరెత్తిన కుస్తీ పోటీలు

## విజేతకు వెండి కడియం అందజేసిన ఎస్. ఐ ఆంజనేయులు



**గాంధారి, ఏప్రిల్ 04(ప్రజాజ్యోతి )**

గాంధారి మండలంలోని మతు సంగం గ్రామంలో శనివారం మల్లయోధుల కేకలతో గ్రామం హోరెత్తిపోయింది. గ్రామ సర్పంచ్ మాదోజీ వందన – బల్వంత్ రావు ఆధ్వర్యంలో, గ్రామ ప్రజల సహకారంతో నిర్వహించిన భారీ కుస్తీ పోటీలు అత్యంత ఉత్సాహంగా సాగాయి. ఈ పోటీలను తిలకించేందుకు గ్రామస్థులతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ పోటీల ప్రత్యేకత ఏమిటంటే, కేవలం స్థానిక క్రీడాకారులే కాకుండా పొరుగు రాష్ట్రమైన మహారాష్ట్ర నుండి సైతం గట్టి మల్లయోధులు తరలివచ్చి తమ బాహుబలాన్ని ప్రదర్శించారు. ఉత్కంఠభరితంగా సాగిన ఈ కుస్తీల్లో యోధులు ఒకరినొకరు ఢీకొంటూ సాగించిన విన్యాసాలు ప్రేక్షకులను కట్టిపడేశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గాంధారి ఎస్.ఐ ఆంజనేయులు పోటీలను పర్యవేక్షించారు. అత్యంత ఆసక్తికరంగా సాగిన చివరి కుస్తీలో విజేతగా నిలిచిన మల్లయోధుడికి ఆయన వెండి కడియాన్ని బహుకరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ మాట్లాడుతూ.. గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడం వల్ల యువతలో క్రమశిక్షణ, శారీరక దృఢత్వం పెరుగుతాయని కొనియాడారు. ఈ క్రీడా వేడుకలో గ్రామ నాయకులు శివాజీ రావు, ముకుందరావు, రాములు, తదితర నాయకులు,వివిధ పార్టీల రాజకీయ నాయకులు, గ్రామ పాలక వర్గ సభ్యులు మరియు తండా వాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సర్పంచ్ దంపతులు అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# క్రీడలతోనే యువత భవిష్యత్ బలంగా మారుతుంది





## -సర్పంచ్ కంటెస్టెంట్ అభ్యర్థి ప్రకాష్

**గాంధారి, ఏప్రిల్ 04 (ప్రజాజ్యోతి)**

యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని సర్పంచ్ కంటెస్టెంట్ అభ్యర్థి జరుపుల ప్రకాష్ అన్నారు. గాంధారి మండలంలోని గుజ్జుల్ తండాలో శనివారం ఆయన స్వంత ఖర్చుతో యువకులకు క్రికెట్ కిట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులు, యువకులు క్రీడల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఖాళీ సమయాన్ని వృథా చేయకుండా, శారీరక దృఢత్వాన్ని పెంపొందించే క్రీడలను అలవాటు చేసుకోవాలని తెలిపారు. గ్రామీణ ప్రాంత యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి తాను ఎల్లప్పుడూ సహకరిస్తానని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తండాకు చెందిన యువకులు, క్రీడాకారులు, గ్రామస్తులు పాల్గొని క్రీడలను ప్రోత్సహిస్తున్నందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆరేపల్లిలో ఉచిత వైద్య శిబిరం నిర్వహణ

### గ్రామస్తులకు ఆరోగ్య పరీక్షలు, ఉచిత మందుల పంపిణీ



**రాజంపేట ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి)**

99 రోజుల ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా రాజంపేట మండలంలోని ఆరేపల్లి గ్రామంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సర్పంచ్ పట్లే రోజా కృష్ణారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో గ్రామస్తులకు రక్తపోటు, మధుమేహ పరీక్షలతో పాటు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు మండల వైద్యాధికారి డాక్టర్ విజయ మహాలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంగీత, ఆరోగ్య విస్తరణ అధికారి మొహమ్మద్ మంజూర్, ఆరోగ్య కార్యకర్తలు యాదమ్మ, చంద్రకళ, రజిత, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ పాల్గొన్నారు.

## ఎల్లమ్మ గుడి వద్ద ఆర్టీసీ స్టాప్ కోరుతూ వినతి



**రాజంపేట ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి)**

రాజంపేట మండల కేంద్రంలో ప్రజలు, విద్యార్థుల సౌకర్యార్థం స్థానిక ఎల్లమ్మ గుడి వద్ద ఆర్టీసీ నిలుపుదల కేంద్రం ఏర్పాటు చేయాలని అఖిలపక్షం తరఫున కామారెడ్డి డిపో మేనేజర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శ్రీకాంత్ మాట్లాడుతూ, ఎల్లమ్మ గుడి పరిసర ప్రాంతంలో ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో ప్రజలు, విద్యార్థులు రాకపోకలు సాగిస్తున్నారని తెలిపారు. బస్సులు ఆగే సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అందువల్ల వెంటనే ఆర్టీసీ నిలుపుదల కేంద్రం ఏర్పాటు చేసి ప్రజలకు, విద్యార్థులకు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు, అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**గాంధారి, ఏప్రిల్ 04 (ప్రజాజ్యోతి)**

ముంబాజిపేట గ్రామంలో శనివారం ఐకేపీ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆత్మ కమిటీ చైర్మన్ దశరథ్ నాయక్ కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సరైన ధర లభించేలా ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కె. నర్సింలు, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు సక్రు నాయక్, ఆత్మ కమిటీ డైరెక్టర్లు సజ్జనపల్లి వెంకటి, కుల సుజాత రాజులు, ఐకేపీ సీసీ నవీన్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రాములు, ఉప సర్పంచ్‌తో పాటు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



## నేరల్ తండాలో మల్లారెడ్డి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**గాంధారి, ఏప్రిల్ 04 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని నేరల్ తండాలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మల్లారెడ్డి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బస్సీ రవీందర్, ఉప సర్పంచ్ రాథోడ్ నెహ్రూ, గ్రామ సెక్రటరీ అజయ్ కుమార్, గ్రామ అధ్యక్షుడు బస్సీ బంతియా పాల్గొన్నారు. అలాగే వార్డ్ సభ్యులు బస్సీ ఇందర్ సింగ్, మంజ మోతిలాల్, మంజ జవర్ సింగ్‌తో పాటు గ్రామస్తులు కూడా పెద్ద ఎత్తున హాజరయ్యారు. గ్రామ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం లక్ష్యంగా ఇలాంటి శిబిరాలు ఎంతో ఉపయోగకరమని నిర్వాహకులు తెలిపారు.



## ముదేల్లిలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**గాంధారి, ఏప్రిల్ 04(ప్రజాజ్యోతి )**

గాంధారి మండలంలోని ముదేల్లి గ్రామ పంచాయతీ పరిధిలో శనివారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ లక్ష్మణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. రైతులు తాము పండించిన పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకేపీ కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరను పొందాలని కోరారు. తక్కువ ధరకే దళారులకు ధాన్యాన్ని అమ్మి ఆర్థికంగా నష్టపోవద్దని సర్పంచ్ రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీసీ కాశీనాథ్, వివిధ మహిళా సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను కోరారు.



## గూడెం - షాప్దీపూర్ తండాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం





### -రైతులకు న్యాయమైన ధరలు
### - మధ్యవర్తుల దోపిడీకి చెక్

**కామారెడ్డి రూరల్ 4ఏప్రిల్ ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం పరిధిలోని గూడెం మరియు షాప్దీపూర్ తండాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గ్రామ సర్పంచులు మోత యాదగిరి గౌడ్, సీతారాం నాయకులు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ సీనియర్ నాయకులు గూడెం శ్రీనివాస్ రెడ్డి గ్రామాల్లో పండుగ వాతావరణంలో జరిగింది. రైతులు పెద్ద సంఖ్యలో హాజరై కొనుగోలు కేంద్రాల ప్రారంభాన్ని స్వాగతించారు.ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ రైతు సంక్షేమం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతులు పండించిన పంటకు సరైన గౌరవం దక్కేలా ఈ కొనుగోలు కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. రైతులు తమ వరి ధాన్యాన్ని నేరుగా ప్రభుత్వానికి విక్రయించడం ద్వారా న్యాయమైన కనీస మద్దతు ధర (ఎం ఎస్ పి) పొందగలరని తెలిపారు. మధ్యవర్తుల దోపిడీకి చెక్ పెట్టడానికి ఈ కేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు.అలాగే రైతులు ధాన్యం తీసుకువచ్చే ముందు తేమ శాతం, నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. తేమ శాతం ఎక్కువగా ఉంటే కొనుగోలు ప్రక్రియలో ఆలస్యం జరిగే అవకాశం ఉందని తెలిపారు. రైతులు సరైన రీతిలో ధాన్యాన్ని శుభ్రపరచి, ఎండబెట్టి తీసుకురావాలని కోరారు.కేంద్రాలలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. తూకం ప్రక్రియలో పారదర్శకత ఉండాలని, రైతులకు రసీదులు వెంటనే ఇవ్వాలని, చెల్లింపులు ఆలస్యం కాకుండా నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ధాన్యం నిల్వ, రవాణా, తేమ పరీక్షల కోసం అవసరమైన సదుపాయాలు కల్పించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గూడెం శ్రీనివాస్ రెడ్డి, ఏపీఎం శ్రీనివాస్, గ్రామపంచాయతీ సెక్రటరీలు, జీపీఓ సురేష్, గ్రామ సంఘాల అధ్యక్షులు ఈశ్వరి, మమత, గోదావరి, సీసీ గంగారెడ్డి, వివో ఏలు లక్ష్మి, కవిత తదితరులు పాల్గొన్నారు. మహిళా సంఘాల సభ్యులు కూడా పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

రైతులు మాట్లాడుతూ ఈ కొనుగోలు కేంద్రాలు ప్రారంభమవడం వల్ల తమకు చాలా ఉపశమనం కలిగిందని తెలిపారు. గతంలో మధ్యవర్తుల వల్ల తక్కువ ధరలకు అమ్ముకోవాల్సి వచ్చేదని, ఇప్పుడు నేరుగా ప్రభుత్వానికి అమ్ముకునే అవకాశం రావడం సంతోషంగా ఉందని అన్నారు. కార్యక్రమం అనంతరం అధికారులు ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రారంభించి, రైతుల నుంచి వరి స్వీకరించారు. గ్రామాల్లో ఈ కొనుగోలు కేంద్రాల ఏర్పాటు రైతులకు నూతన ఆశలు నింపుతూ వ్యవసాయ రంగానికి ఊతమిచ్చే చర్యగా నిలుస్తుందని గ్రామస్థులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## మర్కల్‌లో ముందస్తు బడిబాట కార్యక్రమం

### -ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని చేపట్టిన సర్పంచ్
### -డిజిటల్ తరగతి గదులు,విశాలమైన క్రీడా మైదానం, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బృందం
### ప్రధానోపాధ్యాయుల సూచన
### -మా పిల్లల్ని ఇదే పాఠశాలలో చేర్పిస్తానని మాట ఇచ్చిన సర్పంచ్ దంపతులు





**సదాశివనగర్, ఏప్రిల్ 04 (ప్రజాజ్యోతి)**

సదాశివనగర్ మండలం మర్కల్ గ్రామంలో ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని చేపట్టిన సర్పంచ్, ఉపాధ్యాయ బృందం.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిరణ్ ప్రసాద్. మాట్లాడుతూ మన గ్రామంలో విద్యార్థుల సంఖ్య తగ్గడం గ్రామంలో ఉన్న పాఠశాలను వదిలేసి ప్రైవేటు పాఠశాలల కు మొగ్గు చూపుతున్న తల్లిదండ్రులు మన పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలన్నారు. మన పాఠశాలలో మంచి నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు విశాలమైన తరగతి గదులు డిజిటల్ తరగతి గదులు విశాలమైన ఆటస్థలం ఎంతో గణనీయంగా మన పాఠశాలలోనే ఉంది విద్యార్థుల తల్లిదండ్రులు గమనించి 2026-27 సంవత్సరంకు గాను మీ పిల్లల్ని మన పాఠశాలలో చేర్పించాలన్నారు. స్థానిక సర్పంచ్ కుంట ప్రియాంక-సుభాష్ రెడ్డి. మాట్లాడుతూ మన పిల్లల్ని ప్రైవేటు పాఠశాలల కు పంపకుండా పిల్లల భవిష్యత్తును తర్జన భరిజన లో పెట్టకుండా ప్రైవేట్ పాఠశాలలు ఇరుకు గదుల తో ఆట స్థలానికి పిల్లలు దూరమయ్యే విధంగా పిల్లల ఎదుగుదల కు మానసికానికి గురవుతారని అన్నారు 2026-27 సంవత్సరంకు గాను మా పిల్లల్ని ఇదే పాఠశాలలో చేర్పిస్తామని సర్పంచ్ ఉపాధ్యాయ సిబ్బందితో అన్నారు. మీరు కూడా పిల్లల్ని మన పాఠశాలలోనే చేర్పించి ఉపాధ్యాయ బృందంతో మాట్లాడి పిల్లలకు మంచి చదువు చెప్పే విధంగా ఉపాధ్యాయ బృందంతో చర్చించి పిల్లల్ని ఇదే పాఠశాలలో చేర్పిద్దామని అన్నారు.విద్యార్థులకు వార్షిక పరీక్షలు ముగిసిన తర్వాత మన పాఠశాల మైదానంలో సమ్మర్ స్పోర్ట్స్ క్యాంపు నిర్వహిస్తానని సర్పంచ్ అన్నారు. విద్యార్థులకు ఆటలు కనుమరుగైపోయి సెల్ఫోన్,టీవీ ల బారినపడి బంగారు భవిష్యత్తుకు దూరమవుతున్నందున సమ్మర్ స్పోర్ట్స్ క్యాంప్ నిర్వహిస్తానని అన్నారు. ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్. మాట్లాడుతూ మన పాఠశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన గురుకుల ఆదర్శ పాఠశాల అర్హత పరీక్షల్లో మన పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు ఫలితాలు సాధిస్తున్నారని పిల్లల్ని బయట పాఠశాలలకు పంపకుండా మన పాఠశాలలో చేర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం ఉప సర్పంచ్ గుర్రపు లింగం. పాలకవర్గం సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాంపూర్ గడ్డలో ఉచిత వైద్య శిబిరం



**గాంధారి ఏప్రిల్ 04 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని రాంపూర్ గడ్డ గ్రామపంచాయతీలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మల్లారెడ్డి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు గ్రామానికి చేరుకుని ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు ఉచితంగా అందజేశారు.ఈ శిబిరంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. గ్రామానికి చెందిన మహిళాలు , పురుషులు పెద్ద ఎత్తున హాజరై వైద్య సేవలు పొందారు.శిబిరాన్ని విజయవంతం చేసిన గ్రామ ప్రజలందరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి వైద్య శిబిరాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని వారు అభిప్రాయపడ్డారు.

## ప్రజాబాటలో విద్యుత్ భద్రతపై అవగాహన




**రాజంపేట ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి)**

ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా రాజంపేట మండలంలోని నడిమి తండా గ్రామపంచాయతీలో విద్యుత్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం విద్యుత్ శాఖ నిర్వహణాధికారి కళ్యాణ్ చక్రవర్తి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వినియోగదారులకు విద్యుత్ ప్రమాదాలు, భద్రతా చర్యలు, విద్యుత్ పొదుపు మార్గాల గురించి వివరించారు. రోజువారీ జీవితంలో విద్యుత్ వినియోగంలో జాగ్రత్తలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బానోత్ లక్ష్మి షేర్ సింగ్, గ్రామ పెద్దలు, రైతులు, విద్యుత్ శాఖ అధికారులు నామ్ దేవ్, సిబ్బంది శ్రీనివాస్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## దోమల సమస్యకు తక్షణ పరిష్కారం

### -పిచికారి చేయించిన సర్పంచ్

**సదాశివనగర్, ఏప్రిల్ 04 (ప్రజాజ్యోతి)**

సదాశివనగర్ మండల కేంద్రంలో దోమల సమస్యను పరిష్కరించేందుకు దోమల మందు పిచికారి చేయించిన సర్పంచ్ శిరీష-రవి

సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో దోమలు ఎక్కువ కావడం వల్ల దోమలు ఇబ్బంది పెడుతున్న అంశాన్ని తెలుసుకొని చిన్నపిల్లలు పెద్దలు రోగాల బారిన పడకుండా గ్రామంలో వాడ వాడ లో పిచికారి కార్యక్రమం చేపట్టగా 6,7 వార్డులలో పాలకవర్గం సభ్యులతో పిచికారి చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ నూతన గృహ ప్రారంభం





**బీబీపేట్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 4**

బీబీపేట్ మండల కేంద్రంలో ఇందిరమ్మ నూతన గృహాన్ని శని వారం రోజున ఉపసర్పంచ్ చందుపట్ల ప్రశాంత్ కుమార్ ప్రారంబించారు. అనంతరం వారికి నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ ప్రశాంత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పేదవారికి ఒక వరంగా ఉంటుందని తెలియజేశారు. ఇట్టి ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులు ప్రతి ఒక్కరూ చేసుకోవాలని తెలిపారు. అనంతరం లబ్ధిదారులు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం తమకు ఎంతో మేలు చేసిందని తమకు సహకరించిన ప్రభుత్వానికి మరియు అధికారులకు ధన్యవాదాలు తెలియజేసి హర్షం వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి పూర్ణ చంద్రోదయ కుమార్, ఎం పి ఓ అబ్బగౌడ్, సెక్రటరీ రమేష్ కుమార్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు అరుణ్, స్వామి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో దాడులు చేయడం సిగ్గుచేటు

**సదాశివనగర్, ఏప్రిల్ 04(ప్రజాజ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై దాడి చేయడం సిగ్గుచేటు అని ఉమ్మడి సదాశివనగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు. అన్నారు. మాజీ జెడ్పిటిసి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో దాడులు చేయడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. ఒక బాధ్యతయుతమైన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో దేశంలోనే తెలంగాణ ను అగ్రగామిగా నిలిపిన వ్యక్తిపై కుట్రపూరితమైన మాటలు చెప్పి మోసపూరితంగా గద్దెనెక్కిన వ్యక్తి రేవంత్ రెడ్డి. కెసిఆర్ కార్యాలయం పై దాడి చేయడం ఏంటని మొండిపడ్డారు. ఇచ్చిన హామీలు ప్రజల వద్దకు చేర్చకుండా దాడి చేయటం ఏంటి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అనుముల్ల రాజయ్య.



సీనియర్ నాయకులు నర్సారెడ్డి. రైతు నాయకులు బీరయ్య. రాజలింగం. యూనిస్. లింగం. బీసీ నాయకులు సాయ గౌడ్. బాల్ రాజు. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతంకు శ్రామికుల్లా పనిచేయాలి

**-కాంగ్రెస్ పార్టీ నాగిరెడ్డిపేట్ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్**

**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్4(ప్రజాజ్యోతి);**

మండలంలో నూతనంగా ఎన్నికైన వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పార్టీ బలోపేతంకు శ్రామికుల్లా పనిచేయాలని నాగిరెడ్డిపేట్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ అన్నారు. శనివారం నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన గ్రామాఅధ్యక్షులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వివిధ గ్రామాలకు నియమించబడిన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని ఈ సమావేశంలో దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, దీవిటి కిష్టయ్య,ఇమామ్, లక్ష్మణ్ ఠాగూర్ తదితరులు, పార్టీ గ్రామ అధ్యక్షులు పాల్గొన్నారు





## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్4(ప్రజాజ్యోతి);**

నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూర్ సొసైటీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను శనివారం ప్రారంభించినట్లు సంఘ ప్రధాన కార్యదర్శి దివిటి మురళి తెలిపారు. వేసవి ధాన్యం వస్తున్న తరుణంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంఘ్వాన్ ఆదేశాల మేరకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను తాండూర్ గ్రామం లో తూకం వేసే కాంటాకు పూజ చేసి ప్రారంభించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ అధ్యక్షులు ఆకిడి గంగారెడ్డి, అక్కంపల్లి గ్రామ సర్పంచ్ వెంక గౌడ్, నాయకులు కిష్టయ్య, సంజీవులు, సంగయ్య తదితరులు రైతులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉభయ ఆలయాల బ్రహ్మోత్సవాలు ముగింపు



**రామారెడ్డి ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి)**

శ్రీ సీతారామచంద్ర స్వామి శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల ముగింపు అంగరంగ వైభవంగా జరిగినందుకు ఆలయ కమిటీ,ఉత్సవ కమిటీ తరపు, అభివృద్ధి కమిటీ, ఈ యొక్క దైవ కార్యక్రమానికి సహకరించిన భక్తులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలపడం జరిగింది. ఈ యొక్క బ్రహ్మోత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి అనుగ్రహమూర్తులైన శ్రీ సీతారామచంద్ర స్వామి,
శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి వారి దివ్య కృపాకటాక్షంతో నిర్వహించిన బ్రహ్మోత్సవాలు విజయవంతంగా, భక్తిశ్రద్ధలతో ముగిసిన సందర్భంగా ఈ మహోత్సవాలలో పాల్గొని తమ భక్తిని చాటుకున్న ప్రతి భక్తుడికి, సేవా కార్యక్రమాలలో పాల్గొన్న వాలంటీర్లకు, విరాళాలు అందించిన దాతలకు, అలాగే ఉత్సవ నిర్వహణలో సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపడం జరిగింది.

## గడ్కోలో కొత్త హైమస్ లైట్లు ఏర్పాటు

**నిజామాబాద్ రూరల్: ఏప్రిల్, 4 (ప్రజాజ్యోతి)**



సిరికొండ మండలం గడ్కోలు గ్రామంలో శనివారం సర్పంచ్ సంద్ర లత శంకర్ ఉపసర్పంచ్ సంపత్ రెడ్డి హైమాస్ లైట్ల ఏర్పాటు గడ్కోలు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామంలో కొత్త హైమాస్ లైట్ల ఏర్పాటు కార్యక్రమం చేపట్టారు. గ్రామంలో వెలుతురు సమస్యను దృష్టిలో ఉంచుకుని ఈ చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్‌తో పాటు గ్రామ వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు. హైమాస్ లైట్ల ఏర్పాటు వల్ల గ్రామంలో రాత్రివేళలు మెరుగైన వెలుతురు లభిస్తుందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

## చల్లగార్గలో అంగన్వాడి కేంద్రాలను పరిశీలించిన ఎంపీఓ రాజేష్

**ధర్పల్లి: ఏప్రిల్/ 4 ( ప్రజా జ్యోతి)**

అంగన్వాడి కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ధర్పల్లి ఎంపీ ఓ రాజేష్ అంగన్వాడి టీచర్లకు మిరు పిల్లలకు సరియైన పౌష్టికాహారం సరైన పద్ధతిలో అందించాలని పనిలో నిర్లక్ష్యం చేయకూడదని ఆయన అన్నారు. అంగన్వాడీలో పిల్లలకు అందించి తగ్గట్టుగా ఎదుగుతున్నారా లేదా అని ఎత్తు మరియు బరువు చూసుకోవాలని రిజిస్టర్ మైంటైన్ చేయాలని, రోజు విడిచి రోజు గుడ్డు బాలామృతం కూడా అందించాలి అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాదె నరేష్ అంగన్వాడీ టీచర్లు ఆయాలు పాల్గొన్నారు



# పలు గ్రామాల్లో చలివేంద్రాలు ప్రారంభించిన ఎంపీఓ రాజేష్, గ్రామల సర్పంచులు





ధర్పల్లి :ఏప్రిల్/ 4 (ప్రజా జ్యోతి)

దుబ్బాకలో సర్పంచ్ సరోజినీ దేవి, సీతయ్యపేట సర్పంచ్ భూమేష్, చల్ల గరిగె సర్పంచ్ గాదె నరేష్, లతో ప్రారంభోత్సవం చేసిన ఎంపీఓ రాజేష్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు వేసవిలో దాహం తీర్చుకోవడానికి ఈ చలివేంద్రాలు ఉపయోగ పడతాయనీ ఈ రెండు నెలలు తీవ్ర స్థాయిలో ఎండలు ఉష్ణోగ్రత పెరగడంతో గ్రామస్తులు డిహైడ్రేషన్కు లోను కాకుండా చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రతి రోజు చలివేంద్రంలో మట్టికుండల్లో మినరల్ వాటర్ అందించలని ఎంపీ ఓ రాజేష్ కోరారు



## దూదిగాం లో చలి వేంద్రం ప్రారంభం






మెండోరా:ఏప్రిల్/0 4 (ప్రజా జ్యోతి):
మెండోరా మండలంలోని పోచంపాడ్ గ్రామంలోని కూడలి వద్ద శనివారం దూదిగాం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని సర్పంచ్ మహమ్మద్ హరుణ్ రషీద్ (బాబా) ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చలి వేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే ప్రజలు ఎండల్లో అవసరం లేకుండా ఎక్కువగా తిరగవద్దని, వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు హరీష్, రవి కుమార్, గంగాధర్, రమేష్, నిలిష్, మల్లేష్, గ్రామ సెక్రెటరీ భారత్ కుమార్, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాములవారి నాగేల్లి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్





ఇందల్వాయి( ప్రజా జ్యోతి) ఏప్రిల్. 4
ఇందల్వాయి మండల కేంద్రంలోనిఇందల్వాయి గ్రామంలో రాములవారి నాగేల్లి కార్యక్రమం నాగిరెడ్డి గోవర్ధన్ టిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ రమేష్ నాయక్. టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశంకుమార్. గ్రామ శాఖ అధ్యక్షులు కాశీరాం పార్టీ నాయకులు పార్టీ నాయకులు గంగాధర్ రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు రాముల వారి ఆశీర్వాదం తీసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే రానున్న రోజుల్లో టిఆర్ఎస్ ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి వచ్చి జెండా ఎగురవేస్తుందని విశ్వాసం విశ్వాసం వ్యక్తం చేశారు. పార్టీ వల్ల ప్రచారం గ్రామస్థాయి కార్యకర్తలు కృషి చేయాలని నాయకులకు పులుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పార్టీ కార్యకర్తలు



పాల్గొన్నారు

## పేకాట స్థావరంపై మెరుపుదాడి... నలుగురు అరెస్ట్



నిజామాబాద్ రూరల్: ఏప్రిల్, 4 (ప్రజా జ్యోతి )
నిజామాబాద్ నగర పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య ఆదేశాల మేరకు సీసీఎస్ ఏసీపీ మస్తాన్ అలీ ఆధ్వర్యంలో పోలీసులు పేకాట స్థావరంపై మెరుపుదాడి నిర్వహించారు. జక్రాన్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కలిగొట్ గ్రామ శివారులో నడుస్తున్న పేకాట కేంద్రంపై నేడు దాడి చేసి నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి నాలుగు వాహనాలు, మూడు సెల్‌ఫోన్లు, రూ. 10,940 నగదు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన నిందితులను, స్వాధీనం చేసుకున్న వస్తువులను తదుపరి చట్టపరమైన చర్యల కోసం జక్రాన్‌పల్లి ఎస్సైకి అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

## బుస్సాపూర్‌లో సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కు పంపిణీ



మెండోరా: ఏప్రిల్ /04 (ప్రజా జ్యోతి): బుస్సాపూర్ గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ముత్యాల సునిల్ రెడ్డి చొరవతో మాధయ్ శకుంతలకు రూ. 60,000 (అరవైవేల రూపాయలు) విలువైన చెక్కును బుస్సాపూర్ సర్పంచ్ నూతపల్లి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు సీఎం సహాయనిధి ఎంతో మేలు చేస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి నోముల శ్రీనివాస్, సల్ల భోజందర్ రెడ్డి, సాయరెడ్డి, రాజన్న, రాజేశ్వర్, వెంకట్ రెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

23

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

రాజంపేట ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి)
రైతులు తమ ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని శివాయిపల్లి గ్రామ సర్పంచ్ బక్కి సంధ్య బాలరాజ్ సూచించారు. శనివారం శివాయిపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనల ప్రకారం క్రమపద్ధతిలో ధాన్యం కొనుగోళ్లు నిర్వహిస్తామని తెలిపారు. రైతులు ఎటువంటి అనుమానాలు లేకుండా ధాన్యాన్ని కేంద్రానికి తీసుకువచ్చి విక్రయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజారెడ్డి, ఉప సర్పంచ్ సాయిరెడ్డి, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మి, దుర్గాదాస్, లత, మహిళా సమాఖ్య సభ్యులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.